ముసుగు వెయ్యద్దు మనసు మీద వలలు వెయ్యద్దు వయసు మీద || 2 ||

ఎగరనివ్వాలి కుర్రాళ్ల రెక్కల్ని తుఫాను వేగాలతో ...

|| ముసుగు వెయ్యద్దు ||

ఎవడి ఆనందం వాడిదంటే ఒప్పుకోలేరా అనుభవించందే తెలియదంటే తప్పు అంటారా

మనసు చెప్పిందే మనకు వేదం కాదనే వారే లేరురా

మనకు తోచిందే చేసి చూద్దాం ఎవడు ఏమంటే ఏంటిరా

|| ముసుగు వెయ్యద్దు ||

సూర్యుడైనా చూపగలడా రేయి చాటున్న రేపుని చీకటైనా ఆపగలదా వచ్చేకలల్ని వద్దనీ

పిరికి పరదా కప్పగలదా ఉరకలేస్తున్న ఆశని దేవుడైనా చెప్పగలడా సమస్యలనేవి రావనీ

ఎన్నో అందాలు స్వాగతిస్తూ కళ్లముందుండగా అందుకోకుండా ఆగిపోతూ ఉసూరు మంటే ఎలా

ఈ ఉడుకూ ఈ దుడుకూ ఈ వెనక్కి తిరగని పరుగు

ఉండదుగా కడవరకూ ఈ వయస్సునిలాగె కరిగిపోనీకు

|| ముసుగు వెయ్యద్దు ||

కొంతకాలం నేలకొచ్చాం అతిధులై వుండి వెళ్లగా కోటలైనా కొంపలైనా ఏవీ స్థిరాస్థి కాదుగా

కాస్త స్నేహం కాస్త సహనం పంచుకోవచ్చు హాయిగా అంతకన్నా సొంతమంటూ ప్రపంచ పటంలో లేదుగా

నిన్న లేపైనా గురుతుకొస్తే తీపి అనిపించనీ ఉన్నకొన్నాళ్ళు గుండెనిండా సరదాలు పండించనీ

నువ్వెవరో నేనెవరో ఓ క్షణాన కలసి నడుద్దాం

సావాసం సంతోషం ఇవి అందించి అందర్లో నవ్వు నింపుదాం

|| ముసుగు వెయ్యద్దు ||

ఎవడి ఆనందం వాడిదంటే ఒప్పుకోలేరా అనుభవించందే తెలియదంటే తప్పు అంటారా

మనసు చెప్పిందే మనకు వేదం కాదనే వారే లేరురా

మనకు తోచిందే చేసి చూద్దాం ఎవడు ఏమంటే ఏంటిరా

|| ముసుగు వెయ్యద్దు ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy